

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**నూతన సంవత్సర శుభాకాంక్షలతో...**

**అవ్వా తాతలకు ప్రేమతో...**

# జగనన్న ప్రభుత్వం
# పెంచి ఇస్తున్న పెన్షన్ కానుక

**ఇకపై ప్రతి నెలా**

# రూ. 2,500/-

| గత ప్రభుత్వంలో పెన్షన్.. | మనందరి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పెన్షన్... | నేటి నుండి పెంచి ఇస్తున్న పెన్షన్... |
|---|---|---|
| రూ. 1,000 | రూ. 2,250 | రూ. 2,500 |

శ్రీమతి/శ్రీ..............................................................

కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ మీకో శుభవార్త అందించాలని ఈ ఉత్తరం రాస్తున్నాను...



నా 3,648 కి.మీ.ల సుదీర్ఘ పాదయాత్రలో అవ్వాతాతల కష్టాలను స్వయంగా గమనించాను. 2019 ఎన్నికలకు 2 నెలల ముందు వరకు గత ప్రభుత్వం పెన్షన్ గా మీకిచ్చిన చాలీచాలని వెయ్యి రూపాయలతో మీరెన్ని అవస్థలు పడ్డారో కళ్లారా చూశాను. అరకొరగా అంతంత మాత్రంగా ... అదీ బకాయిలతో పెన్షన్ ఇస్తున్న పరిస్థితిని తెలుసుకున్నాను. ఆ అరకొర పెన్షన్ అందుకోవడానికి ఆత్మాభిమానాన్ని చంపుకొని జన్మభూమి కమిటీల సభ్యుల చుట్టూ తిరుగుతూ లంచాలు, వివక్షతతో కూడిన వ్యవస్థలో వృద్ధులు, దివ్యాంగులు రోజుల తరబడి చేంతాడంత క్యూలైన్లలో పడ్డ కష్టాన్ని అర్థం చేసుకున్నాను.

**ఇంతకన్నా దారుణమైన నిజం మరొకటుంది !!** ఎలాగైనా పెన్షన్ల సంఖ్యను తగ్గించడానికి అర్హులు ఎంతమంది ఉన్నా ఒక్కో గ్రామానికి ఇన్నే పెన్షన్లని గత ప్రభుత్వం కోటా పెట్టింది. ఆ కోటాకు మించి ఎంత మంది అర్హులున్నా వారెవ్వరికీ పెన్షన్లు ఇవ్వలేదు. "అయ్యా మేము అర్హులమే కదా.. మా కెందుకు పెన్షన్లు ఇవ్వడం లేదు? అని అడిగిన వారికి నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా, అమానవీయంగా ఇచ్చిన సమాధానం ఏమిటో తెలుసా "మీరు ఏ పార్టీ వారు ? మీ గ్రామానికి ఇన్నే పెన్షన్లు... పెద్దాయనా మీ ఊరిలో ఎవరైనా పెన్షనరు చనిపోతే నీ సంగతి అప్పుడు చూద్దాంలే" అని... మనిషన్న వారికెవరికైనా ఇలాంటి సమాధానాలు వింటే కన్నీళ్లు రాకుండా ఉంటాయా?

జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

పోనీ గత ప్రభుత్వంలో పెన్షన్లకు అర్హులను గుర్తించే పద్ధతి ఏమైనా బాగుందా అంటే అదీ లేదు.. దిక్కుమాలిన జన్మభూమి కమిటీలను తన వర్గం, పార్టీ వారితో నింపి ఆ కమిటీలు అర్హులను గుర్తిస్తాయని ఉత్తర్వులు ఇవ్వడంతో సీనియర్ సిటిజన్లు అయిన మీరు ఆ పనికిమాలిన కమిటీల ముందు కాళ్లా వేళ్లా పడే పరిస్థితిని వాళ్ళు కల్పించారు. లంచాలు ఇస్తేనో, తమ వర్గం వారు అయితేనో, తమ పార్టీ వారు అయితేనో పెన్షన్లు ఇచ్చే పరిస్థితి.. ఇంతా చేసి వారు  ఇచ్చింది ఎంత మందికో తెలుసా...!? కేవలం 39 లక్షల మందికి మాత్రమే.. వాళ్ళు పెన్షన్ల పై నెలకు ఖర్చు చేసింది కేవలం రూ. 400 కోట్లే.. ఈ దుస్థితిని చూసి "ఆనాడే  నా మనస్సులో  ధృడంగా సంకల్పించుకున్నాను. ఈ పరిస్థితి మారాలి, అవ్వా తాతలు, అక్కచెల్లెమ్మల కన్నీళ్లు తుడవాలి.. వారి ముఖంలో కనిపించే చిరునవ్వులే నాకు ఆశీర్వాదాలు అవ్వాలని". ఇదే విషయాన్ని నా పాదయాత్రలో ప్రకటించాను, మేనిఫెస్టోలో కూడా రాశాను...

దేవుని చల్లని దీవెనలతో, మీ అందరి ఆశీర్వాదాలతో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చిన తొలిరోజే తొలి సంతకంగా, నా ప్రమాణ స్వీకారోత్సవంలోనే పెన్షన్ల  పెంపుకు ఆదేశాలు ఇచ్చాను.. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతి నెలా మొదటి రోజే మీ గడప ముందుకు వచ్చి, మీ తలుపు తట్టి, మీకు గుడ్ మార్నింగ్ చెప్పి, పెంచిన పెన్షన్ మీకు అందేలా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశాను. కరోనా కారణంగా ఎన్ని కష్టాలు ఉన్నా, ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా, మీ కష్టాలు తెలుసు కాబట్టి మీకు ఠంచన్‌గా పింఛన్ అందేవిధంగా చూసుకుంటున్నాను.

పెన్షన్ లు ఎలా తగ్గించాలా అనేది గత పాలకుల విధానం అయితే అర్హులు ఏ ఒక్కరూ పెన్షన్లకు దూరంగా ఉండకూడదన్నది నా పోరాటం. అందుకే అత్యంత పారదర్శక విధానంలో కులం, మతం, ప్రాంతం ఆఖరుకి ఏ రాజకీయ పార్టీ అనేది కూడా చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ లంచాలు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందిస్తున్నామని సగర్వంగా చెపుతున్నాను. గ్రామ, వార్డు సచివాలయాల్లో  అర్హుల జాబితాను ప్రదర్శించి మరీ సామాజిక తనిఖీ ద్వారా అర్హులను గుర్తించి వారికి పెన్షన్ అందిస్తున్నాము, అర్హులెవరైనా ఏ కారణం చేతైనా మిగిలిపోతే కూడా వాళ్ళకి మరో అవకాశం ఇస్తూ వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ధృవీకరించుకుని వారికి కూడా పెన్షన్లు అందిస్తున్నాం.

గత పాలకులు దిగిపోయే ఆరు నెలల ముందు వరకు ఇచ్చిన పెన్షన్ల సంఖ్య 39 లక్షలు అయితే నేడు మన ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు దాదాపు 61 లక్షలు.  గత ప్రభుత్వం పెన్షన్ల మీద ఖర్చు పెట్టింది నెలకు రూ. 400 కోట్లు అయితే నేడు పెన్షన్లపై మన ప్రభుత్వం నెలకు ఖర్చు పెడుతున్నది దాదాపు  రూ. 1450 కోట్లు. ఆర్థిక భారం అయినా,  కరోనా కష్టాలు ఎన్ని ఉన్నా, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మల ముఖాల్లో ఆనందం చూడాలన్న తపనతో ఏటా దాదాపు రూ. 18,000 కోట్ల పెన్షన్ల ఖర్చు చిరునవ్వుతో మనందరి ప్రభుత్వం భరిస్తుంది.  ఈ జనవరి 1 నుంచి పెంచబోతున్న పెన్షన్‌తో ఈ ఖర్చు ఈ యేడు దాదాపు రూ. 20,000 కోట్లకు చేరుతుంది.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు పెన్షన్ల పై  ఖర్చు చేసింది దాదాపు 45వేల కోట్లు.


ఆ రోజు ఇచ్చిన మాట.. "పెన్షన్లను క్రమంగా మూడు వేల వరకు పెంచుతాము" అని.. ఆ మాటను నిలబెట్టుకుంటూ  ఈ నూతన సంవత్సర శుభ దినాన, మీ పెన్షన్లను నెలకు మరో 250 రూపాయలు పెంచుతూ 2,500 రూపాయలు చేస్తున్నాను. ఈ నెల నుంచి క్రమం తప్పకుండా మీకు పెంచిన పెన్షన్ మొత్తం నెలకు 2,500 రూపాయలు అందుతుంది. ఒకవేళ  పెన్షన్లు అందుకోవడంలో మీకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే మీరు మీ గ్రామ, వార్డు వాలంటీర్ లేదా గ్రామ, వార్డు సచివాలయాన్ని సంప్రదించండి. వాళ్లే దగ్గర ఉండి మీ చేయి పట్టుకుని నడిపిస్తారు. మీకు పెన్షన్ అందేలా అన్ని విధాలా సహాయం చేస్తారు.

మీరు బాగుండాలని మనసారా కోరుకుంటూ, దేవుడు మీకు మంచిచేసే అవకాశం ఇంకా ఎక్కువ ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను...

ప్రేమతో మీ కుటుంబ సభ్యుడు

వైయస్ జగన్

(వై.యస్. జగన్ మోహన్ రెడ్డి)
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్



జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం...